

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శుక్రవారం | 5 డిసెంబర్ 2025




## రాజంపేట అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**-ప్రజా సమస్యలకే ప్రథమ ప్రాధాన్యత -గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ**

**-తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**-డిఎల్‌పిఓ కార్యాలయం ప్రారంభం**

**-ముఖ్యఅతిథిగా హాజరైన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ, పాలనాపరమైన సంస్కరణలను సక్రమంగా అమలు చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం రాజంపేట మండలం,బోయనపల్లె నందు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి నూతన డిఎల్డిఓ కార్యాలయాన్ని చమర్తి జగన్‌మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాల అభివృద్ధికి ప్రతిష్టమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని, గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ముఖ్య అధికారులు, జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పుల్లంపేట చెరువు పనులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**అధికారులకు పలు సూచనలు**

**పుల్లంపేట మైసూర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండల కేంద్రంలో చెరువు మరమ్మత్తుల పనులను అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పుల్లంపేట చెరువు మరియు దానికి సంబంధించిన ఆనకట్టలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుల్లంపేట చెరువులోకి నీరు రావడానికి జరుగుతున్న పనుల గురించి ఇరిగేషన్ ఏఈఈ నాగేంద్ర నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. పుల్లంపేట చెరువుకి నీరు రావాలంటే గారాలమడుగు ఊరి దగ్గర ఉన్న అప్పారాజుపేట ఆనకట్ట దగ్గర నుండి పుల్లంపేట చెరువు వరకు కాలువ సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు ఉన్నదని ఈ కాలువ అక్కడక్కడ పూడిపోయి ఉన్న మిగతా 2లో

## రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

**-కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన చమర్తి జగన్మోహన్ రాజు**

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** అన్ని అర్హతలు ఉన్న రాజంపేట ప్రజల అభిప్రాయం మేరకు జిల్లా కేంద్రంగా ప్రకటించాలని, ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. గురువారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ని కలిసి రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయమని విజ్ఞప్తి చేశారు. రాజంపేట ను జిల్లాకేంద్రం చేయడానికి ఉన్న వసతులు మరియు అర్హతలు గురించి చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్లమెంట్ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు, టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, గీతాంజలి వెంకట రమణ,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ప్రతాప్ కుమార్ రాజు , టీడీపీ .రాష్ట్రకార్యదర్శి ఇదిమడకల కుమార్, టీడీపీ మండల రూరల్ అధ్యక్షుడు మేడికొండు రవి కుమార్ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి.. వేణుగోపాల్..జిల్లా అధ్యక్షుడు శివకుమార్. ఆనంద్. కరీం. ప్రవీణ్, శివరామ రాజు,సమ్మెట శివప్రసాద్, షబ్బీర్ అహమద్..తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.







## చిట్వేలి రాపూరు జిల్లా సరిహద్దు వంక ఉధృతం



**-రెండు జిల్లాలకు రాకపోకలకు అంతరాయం**

**-వాహనాలను వెళ్ళనివ్వకండి జాగ్రత్తలు పాటించండి**

**-రాజంపేట ఏఎస్ పి మనోజ్ రామనాథ్ హెగ్డే**

**-ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు ప్రజలు**

**-25 సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి వంకపైబ్రిడ్జిని నిర్మించండి**

**చిట్వేలి, మేజర్ న్యూస్:** పేరుకేమో మిగతా 2లో

## రాయచోటిని అన్ని జిల్లాలకు దీటుగా అభివృద్ధి చేస్తాం

**-ఇచ్చిన హామీల నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు**

**-మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ని కొనసాగిస్తామంటూ ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, రాయచోటి జిల్లా కేంద్రాన్ని రాష్ట్రంలో అన్ని జిల్లాలకు దీటుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ని కొనసాగిస్తూ ప్రభుత్వం గెజిట్ ను విడుదల చేయడాన్ని హర్షిస్తూ జిల్లా కేంద్రమైన రాయచోటిలో ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ ఆధ్వర్యంలో థాంక్యూ సీఎం సార్ అంటూ కృతజ్ఞతాభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. టిడిపి కార్యకర్తలు, మిగతా 2లో





సూర్య
www.suryaa.com







## ఎం రాచపల్లికి రాకపోకలు బంద్

**-ఇబ్బందులు పడ్డ గ్రామ ప్రజలు -ప్రధాన రహదారుల వద్ద ఆర్ అండ్ బి హెచ్చరికబోర్డులు**

**చిట్వేలి, మేజర్ న్యూస్:** తుఫాను ప్రభావంతో మైల పల్లె, రాచపల్లి, గ్రామానికి రాకపోకలకు అంతరాయం కలిగింది. కొత్తపల్లి నుండి ఆ గ్రామానికి చేరుకోవాలంటే రెండు కిలోమీటర్లు అదే అలిగేరు కు అలుగు నీరు రావడంతో నామమాత్రంగా యేసున్న తాత్కాలిక బ్రిడ్జి కొట్టుకుపోయింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు చిట్వేల్ లో కురుస్తున్న మాట అందరికీ తెలిసిందే. నేనే పద్యంలో గురువారం, ఉదయం అలిగేరు వంక ఉదృతంగా సాగడంతో ఎం రాచపల్లికి రాకపోకలు పూర్తిగా నిలబడిపోయాయి. నీటి ప్రవాహంలో తాత్కాలికంగా ఉన్న రోడ్డు కొట్టుకుపోయింది. ఆ గ్రామంలో నుంచి చిట్వేలికి రావాలంటే ఏడు కిలోమీటర్లు వెళ్లి రావాల్సిన పరిస్థితి ఆ గ్రామ ప్రజలకు ఏర్పడింది. ఎప్పటినుండో బ్రిడ్జి నిర్మిస్తామని ఆ ప్రాంత ప్రజలకు వాగ్దానాలు చేసిన ప్రజా ప్రతినిధులు వచ్చి వెళ్లిన మాట ఇచ్చిన మాట మరిచినట్లున్నారని మా పరిస్థితి ఇంతేనా అని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు వచ్చినప్పుడు అల్లా ఉన్న కాస్త రోడ్డు కొట్టుకొని పోవడమే తప్ప శాశ్వత పరిష్కారం మాత్రం చేయడం లేదని ఆ గ్రామ ప్రజలు వాపోయారు. ఇకనైనా బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు రైతులకు గ్రామాల నుండి వెళ్లే మార్గాన్ని సులభతరం చేయాలని ప్రభుత్వాన్ని ఆ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## రైల్వే కోడూరులో కుండపోతగా వర్షాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణ, మండల పరిసర ప్రాంతాలలో గత నాలుగు రోజులుగా భారీగా వర్షం కురుస్తోంది. ఉదయం 4 గంటల నుండి కురుస్తున్న వర్షానికి గుంజన నది నీటిమట్టం పెరిగి, కడప రేణిగుంట ప్రధాన రహదారిపైకి చేరింది. ఈ వరద నీటితో చిరు వ్యాపారాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రైతుల పొలాల్లోకి కూడా నీరు చేరి పంట నష్టం వాటిల్లుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.టోల్ గేట్ నుండి రహదారి పై వర్షపు నీటి వలన వాహనాలకు పాదాచారులకు తీవ్రంగా అంతరాయం కలిగింది. ఏ ప్రభుత్వం వచ్చినా ఎంతమంది ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు రైల్వే స్టేషన్ రోడ్లో కొన్ని సంవత్సరాలుగా రోడ్డుపైనీరు నిలవడంతో స్కూల్ , కాలేజీ కి వెళ్ళే విద్యార్థులకు నీటి వలన వాహనాలకు పాదాచారులకు చాలా ఇబ్బందికరమైన విషయమే అయినా ఎవరూ పట్టించుకొన్న పాపానపోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే కోడూరులో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.రైల్వే కోడూరును కాపాడేదెవరని స్థానిక ప్రజలు ఎదురు చూస్తున్నామని అంటున్నారు.

## చెరువును తలపిస్తున్న పంట పొలాలు

**-ఇబ్బందులు పడుతున్న రైతన్నలు**



**చిట్వేలి మేజర్ న్యూస్:** భారీ వర్షాలకు పంట పొలాలు సైతం చెరువులను వంకలను తలిచేలా పంట పొలాలు తయారయ్యాయి. తుఫాను కారణంగా ఎల్లమ్మ రాజు చెరువు అలుగు ఉదృతంగా సాగడంతో వాటి నుంచి వచ్చే నీరు పంట కాలవలకు వెళ్లే రహదారులన్నీ బూడిపోవడంతో కాలవల వెంబడి వెళ్లవలసిన నీరు. పంట పొలాలపై నీరు వెళ్లడంతో పొలాలన్నీ చెరువును తలపించేలా మారాయి. పంట పొలాలకు ఉన్న కాలువల పట్ల ఇరిగేషన్ అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుంపుమంటున్నాయి. అసలు ఇరిగేషన్ అధికారి మండలంలో ఉంటే కదా అని రైతులు వాపోతున్నారు. తుఫాన్లు వచ్చినప్పుడు హడావుడి తప్ప ఏనాడు పంట కాలువలు నీటి వనరులపై ఆ శాఖ అధికారులు చొరవ చూపిన దాఖలాల లేవని రైతన్నల ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది అన్ని పంటలు నష్టపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఉన్న అరటి చెట్లల్లో భారీగా నీరు నిలబ డ డం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నమాట ఆ శాఖ అధికారికి తెలియదా అని



రైతులు ప్రశ్నించారు. ఇకనైనా పంటలు వేసిన రైతు ఇబ్బందులు పడకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులకు పంట కాలవల విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి కాలువలను పునరుద్దించాలని ఆ శాఖ ఉన్నత స్థాయి అధికారులను రైతన్నలు వేడుకున్నారు.







## రాయచోటిని అన్ని జిల్లాలకు దీటుగా అభివృద్ధి చేస్తాం



**(మొదటి పేజీ తరువాయి)**ప్రజలు, విద్యార్థులు, వ్యాపార వర్గాలతో కలిసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెక్ పోస్ట్ శివాలయం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞతాభినందన సభలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో అన్నమయ్య జిల్లాను అన్ని జిల్లాలకు ధీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా కేంద్రానికి రాయచోటి అనువైన ప్రాంతమని, నీటి సౌకర్యంతో పాటు మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. జిల్లా ఏర్పాటు కోసం సహకరించిన మంత్రివర్గ ఉప సంఘానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాన న్నారు. ఏ రాజకీయ పార్టీ నిర్వహించలేని విధంగా ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ ముందుకు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞత తెలుపుతూ సభ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా భారీ స్థాయిలో జనం తరలి రావడం గొప్ప విషయం ఉన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల సహకారంతో రానున్న మూడున్నర సంవత్సరంలో జిల్లా కేంద్రమైన రాయచోటి ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమం లో పట్టణం లోని పలు విద్యాసంస్థల అధినేతలు,టీడీపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేలి రాపూరు జిల్లా సరిహద్దు వంక ఉధృతం

**(మొదటి పేజీ తరువాయి)** పాలకుల హడావుడి చెప్పిన మాట నిలబెట్టుకొని అలనాటి పాలకుల నుండి ఇప్పటివరకు కొనసాగుతున్న తంతు ప్రతి ఏడాది ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఇది ఎక్కడో కాదు చిట్వేలి, రాపూర్ కు వెళ్లే రెండు జిల్లాల సరిహద్దు ప్రాంతాల ఉన్న ఓ వంక 2001నుండి అప్పట్లో భారీ తుఫాను రావడంతో కనీసం మూడు నెలల పాటు చిట్వేలు నుండి రాపూర్ కి నెల్లూరుకి వెళ్లడానికి వీలు లేకుండా భారీ స్థాయిలో కొట్టుకుపోయిన దారులు అది అప్పటి పాలకులకు తెలిసిన నామమాత్రానికి ఏదో చేశారు. అప్పటి పాలకులు ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప రెండు జిల్లాల సరిహద్దుగా ఉన్న ఆ వంక పై చిన్నపాటి బ్రిడ్జి ను నిర్మించలేక పాలకులు మాటలు చెప్పడమే తప్ప చేసిందేమీ లేదని ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు తుఫాన్లు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వాలు మాటలు చెప్పి తప్పించుకుంటున్నాయి తప్ప ఈ చిన్నపాటి పనిని కూడా చేయలేకపోయాయని ప్రభుత్వాలపై విమర్శలు కుప్పమంటున్నాయి. అటు అన్నమయ్య జిల్లా నుండి నెల్లూరు జిల్లా సరిహద్దు ప్రాంతమైన రాజు కుంట క్రాస్ రోడ్డు వద్ద ఇటు వైపు పోలీస్ చెక్ పోస్ట్ అటువైపు ఫారెస్ట్ చెక్ పోస్ట్ మధ్యలో వంక వర్షం పడితే చాలు వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సిందే ఇప్పటివరకు ఆ వంక పై చర్యలు తీసుకోకుండా సమస్యను పరిష్కరించకుండా అటు ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది ఆ వంక గురువారం, ఉదయం నుండి రెండు మూడు బస్సులు తప్ప చిన్న వాహనాలు కార్లు మోటార్ బైకులు వెళ్లాలి అక్క నెల్లూరు జిల్లా నుండి వచ్చే ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడడమే కాక అన్నమయ్య జిల్లా నుండి నెల్లూరు జిల్లాకు వెళ్లాల్సిన ప్రజలు అదే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న మోటార్ బైకులను ట్రాక్టర్లో ఎక్కించుకొని అవతలి వైపు గుదించడం అవతలో ఉన్న వారిని యువతలకి తేవడం వంటి పనులు కాసేపు చేశారు రోజుకు కనీసం వందలాది వాహనాలు వెళ్లే ఆ ప్రధాన రహదారి తుఫాను కారణంగా రాజు కుంట చెరువు అలుగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రధాన రహదారి కింద ఉన్నావ్ వంక ఉధృతంగా సాగుతుంది. ఇలాగే వర్షం కొనసాగితే పూర్తిస్థాయిలో ఆ వంక ఉన్న రహదారి దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత పాలకులైన పట్టించుకుని ఆ వంక పై బ్రిడ్జిని నిర్మించాలని ఇబ్బందులు పడ్డ అక్కడ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రాజంపేట ఏఎస్పి**

తుఫాను కారణంగా రాజంపేట ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే, వంకలు వాగులు, చెరువులను పరిశీలించారు. చిట్వేలి రాపూర్ ప్రధాన రహదారి ఆనంపల్లి వద్ద ఉధృతంగా సాగుతున్న వంకను పరిశీలించడంతోపాటు అక్కడ ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ప్రజలను చూసి పోలీసులను ఎవరిని నీటిలో వెళ్లకుండా గట్టి ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. తుఫాను కారణంగా ఏదైనా అవసరమైతే తప్ప అనవసరంగా ఇటువంటి చోటికి వచ్చి ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఆయన ప్రజలకు సూచించారు. రాజంపేట సబ్ కలెక్టర్ , వారి సిబ్బందితో కలిసి ఇబ్బందులు ఉన్న ప్రదేశాలను జల్లెడ పట్టారు. వాగులు వంకలు ఉన్నచోట వీఆర్ఏలను ఏర్పాటు చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలను పూర్తిస్థాయిలో ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజన సమయంలో వంక ఇటువైపు ఉన్న ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆనంపల్లి వద్ద ఉన్న ప్రయాణికులు ప్రజలు వెనక్కు వెళ్లలేక ముందుకు రాలేక ఇక్కట్లు పడ్డారు. అనంపల్లి గ్రామ ప్రజలు అక్కడున్న ప్రయాణికులకు మధ్యాహ్న సమయంలో భోజనాల అందించినట్లు ప్రయాణికులు తెలియజేశారు. వరదలు వచ్చినప్పుడు హడావిడి చేసే దానికన్నా శాశ్వత పరిష్కారం బ్రిడ్జి నిర్మాణం తోనే పరిష్కారం దొరుకుతుందని ఆ ప్రాంత ప్రజల అన్నారు. ఇకనైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు వాహనదారుల పట్ల ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకొని రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## పుల్లంపేట చెరువు పనులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**(మొదటి పేజీ తరువాయి)**కారణంగా ఆ పూడికను తీసే పనులు జరుగుతున్నాయని కలెక్టర్కు వివరించారు. వాగులు వంకలు క్రాస్ అయ్యే దగ్గర, రోడ్డు క్రాస్ అయ్యే దగ్గర స్ట్రక్చర్స్ పనుల గురించి నివేదికను సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పుల్లంపేట మండలంలోని ఏ చెరువు కైనా నీరు వచ్చే మార్గాలు ఉంటే వాటిని పరిశీలించి అతి తక్కువ ధరలో వాటిని పునర్నిర్మాణం చేసి చెరువులను నింపవలసిందిగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుల్లంగేరు మరియు పుల్లంగేరు పైన ఉన్న అన్ని ఆనకట్ల గురించి అలాగే చెరువుల గురించి, గొలుసుకట్టు చెరువులకు సంబంధించిన వివరాలు ఏఈఈ నాగేంద్ర నాయక్ జిల్లా కలెక్టర్కు వివరించారు. గొలుసుకట్టు చెరువులలో భాగంగా నూకనపల్లి ఆనికట్ట వద్ద ఉన్న కాలువ ద్వారా రాతి చెరువు, అనంత సముద్రం పెద్ద చెరువు, అనంత సముద్రం చిన్న చెరువు, వత్తలూరు చెరువు, ఆంజనేయ స్వామి బుగ్గ తర్వాత ఊట్కూరు చెరువుకు పుల్లంగేరు నీరు సరఫరా కావడం జరుగుతుందని కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, పుల్లంపేట మండలం తాసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో కార్యాలయ శ్రీధర్ రెడ్డి, ఆర్ఐ రాజశేఖర్, పాల్గొన్నారు.



# మంత్రిపై వైసీపీ వాళ్లు బురద చల్లడం మంచిది కాదు

**-బీసీలు అంటే మంత్రికి చాలా అభిమానం -స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్**



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** వైసిపి నేత విజయభాస్కరపై జరిగిన దాడికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, టిడిపి నాయకులకు ఏమి సంబంధం అని స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం నాడు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ వాళ్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై బురద చల్లడం మంచిది కాదని హెచ్చరించారు. టిడిపి వాళ్లు ఎవరిపైన అయినా దాడి చేసిన దాఖలాలు లేవన్నారు. 18 నెలలుగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని విమర్శిస్తున్న పట్టించుకోకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నార న్నారు. మంత్రి ఎన్నడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని ఆయన తెలిపారు. నిరంతరం సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే పనిలో నిమగ్నం అయ్యారని ఆయన తెలిపారు. ఇకపోతే బీసీలు అంటే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి చాలా అభిమాన మని గుర్తు చేశారు. 6 మండ లాలలో ఆరు మంది బీసీ సోదరులకు డైరెక్టర్ పదవులు ఇచ్చి బీసీలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు. వైసీపీ నేత విజయభాస్కర్ పై జరిగిన దాడి సంఘటనను పోలీసులు నిజానిజాలు తేల్చుతారన్నారు. పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

# గల్ఫ్ కో కన్వీనర్ గా గోవిందు నాగరాజు నియామకం



**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలం చక్రంపేట గ్రామానికి చెందిన గోవిందు నాగరాజు గల్ఫ్ కో కన్వీనర్గా గురువారం నియామకం అయ్యారు. వైఎస్ఆర్ సిపి ఆవిర్భావం నుండి పార్టీకి విధేయుడుగా ఉంటూ అహర్నిశలు పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగింది వైఎస్ఆర్ సిపి యన్ఆర్ఐ విభాగంలో మొదటగా కువైట్ కమిటీలో 2012 గవర్నిరింగ్ కౌన్సిలర్ గా 2017 కువైట్ కో కన్వీనర్గా 2024 గల్ఫ్ కో కన్వీనర్గా 2025 అధిష్టానం నియమించింది గోవిందు నాగరాజు సేవలను మరియు పార్టీ అంకిత భావంతో పనిచేస్తున్నందుకు మరోసారి గల్ఫ్ కో కన్వీనర్ నియమించారు. ఈ సందర్భంగా గోవిందు నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను రెండవసారి గల్ఫ్ కో కన్వీనర్గా నియమించినందుకు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి మరియు రాజంపేట యంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి గార్లకు కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ ఇందుకు సహకరించిన యన్ ఆర్ ఐ గ్లోబల్ కన్వీనర్ ఏ. సాంబశివ రెడ్డి కి గల్ఫ్ కన్వీనర్ బిహేచ్ ఇలియాజ్ కి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసన సభ్యులు అకేపాటి అమర్నాథ్ రెడ్డికి రైల్వే కోడూరు మాజీ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనువాసులుకి నా రాజకీయ ఎదుగుదలకు అన్ని విధాలా సహకారం అందించినందుకు ధన్యవాదములు తెలియజేశారు.

# గిరిధర్ రెడ్డి అక్రమ క్వారీ నిర్వహణపై కేసు నమోదు

**- బి.కొత్తకోట సీఐ గోపాల్ రెడ్డి వెల్లడి**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** అక్రమ మద్యం తయారీలో సస్పెండ్ అయిన తంబళ్లపల్లి నియోజవర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ జయచంద్రా రెడ్డి కంకర క్వారీని గనులు శాఖ అధికారుల బృందం అక్టోబర్ 8 గురువారం తెల్లవారుజామున సీజ్ చేసిన విషయం విదితమే. బి.కొత్తకోట మండలం,తుమ్మలగుంట సమీపంలోని కంకర క్వారీ ఏర్పాటుకు అనుమతులు కోరుతూ జయచంద్రా రెడ్డి బావమరిది గిరిధర్ రెడ్డి పేరిట దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు ఆమోదం తెలపకముందే వారి క్వారీ నడుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే నకిలీ మద్యం తయారీ అంశంలో పార్టీ నుంచి సస్పెండ్ అయిన జయచంద్రా రెడ్డిపై టిడిపి పార్టీ ఆగ్రహంగా ఉంది.ఈ నేపథ్యంలో అతని కార్యకలాపాలపై దృష్టి సారించింది.నియోజకవర్గంలో ఆయన చేసిన కార్యకలాపాలపై ఆరా తీస్తోంది.నకిలీ మద్యం కేసులో ఏ 18గా ఉన్న తంబళ్లపల్లి మాజీ టిడిపి ఇంచార్జ్ జయచంద్రా రెడ్డి బావమరిది గిరిధర్ రెడ్డి అనుమతులు లేకుండా బి.కొత్తకోట మండలం,తుమ్మనగుట్ట వద్ద సర్వేనెంబర్ 111లో అనుమతులు లేకుండా అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నారని మదనపల్లి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో కేసు వేసిన మైన్స్ అండ్ జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ డి.వీ రంగ కుమార్,కోర్టు ఆదేశాల మేరకు బి.కొత్తకోట పోలీస్ స్టేషనులో కేసు నమోదు చేసినట్లు సీఐ గోపాల్ రెడ్డి తెలిపారు.



# విభిన్న ప్రతిభావంతులు భవిత సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- మండల విద్యాశాఖ అధికారి-2 రాజగోపాల్ వెల్లడి**





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భవిత కేంద్ర సేవలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ రాజగోపాల్ పేర్కొన్నారు.పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గల భవిత కేంద్రంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజగోపాల్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భారతి,భవిత కేంద్రం సహిత విద్య ఉపాధ్యాయులు నాగేంద్ర,రెడ్డమ్మ,ఫిజియోథెరపిస్ట్ షాహిన్ తాజ్,రెడ్డి రాణి,స్కూల్ అసిస్టెంట్ రామచంద్ర,జిల్లా వికలాంగుల అసోసియేషన్ అధ్యక్షుడు మౌలాలి,గొంగడి కృష్ణమూర్తి,రఘు,చంద్ర,అంద ఉపాధ్యాయులు గురు ప్రసాద్, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది గిరిబాబు,దివ్యాంగ పిల్లలు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ రాజగోపాల్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో దివ్యంగ పిల్లలకు ఎన్నో రకాలు సేవలు అందిస్తున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఉచిత యూనిఫామ్స్,పుస్తకాలు, షూస్,మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు.అంతేకాకుండా దివ్యాంగ పిల్లలకు ఉచిత పరికరాలు,ప్రయాణ భత్యం నెలకు రూ.600,ఎస్కార్ట్ అలెవెన్స్ రూ. 300,దివ్యాంగ బాలికలకు ప్రత్యేక అలెవెన్స్ రూ. 300,శనివారం ఇంటివద్దనే సహిత ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ ఇచ్చి,నెలకు రూ.300 చొప్పున 10 నెలలకు రూ.3 వేలు అందించడం జరుగుతుందని వివరించారు.దివ్యాంగుల అసోసియేషన్ మౌలాలి మాట్లాడుతూ దివ్యాగ్యులందరికి రూ.6 వేలు,రూ.10 వేలు పెన్షన్ ప్రభుత్వం అందిస్తుండడం ఎంతో ఆసరాగా ఉంటుందని వివరించారు.పాఠశాలలలో చదువుకుంటున్న దివ్యాంగ పిల్లలకు లాంగ్వేజస్,మార్కులలో 10, 20 శాతం మార్కులతో పాస్ సౌకర్యం,స్క్రైబ్ పరీక్షలలో ఎక్కువ సమయం లాంటి రాయితీలు కల్పిస్తున్నారన్నారు.అనంతరం దివ్యాంగ పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు.

# పంచాయతీ కార్యాలయంలో వర్షం నీరు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలోకి భారీ వర్షపు నీరు చేరడంతో సిబ్బంది ఇసుక మూటలు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ నీరు లోపలికి వస్తుండటంతో కార్యాలయ సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాగే వర్షం కురిస్తే కార్యాలయానికి ముప్పు వాటిల్లుతుందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షానికి కడప రేణిగుంట ప్రధాన రహదారిపై కూడా నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పంచాయితీ ఆఫీస్ దిగువున ఉండడంతో ప్రధాన రహదారిపై వచ్చే వర్షపు నీరు అంతా పంచాయతీ కార్యాలయంలో చొరబడి సిబ్బందికి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ చూపి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# సబ్ రిజిష్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిష్ట్రార్ ఆకస్మిక తనిఖీ

**– ఐదు మంది స్టాంప్ వెండర్లు లైసెన్సులు రద్దు**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం జిల్లా రిజిస్ట్రార్ రమణమూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు.కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ప్రజల నుంచి వచ్చిన నేపథ్యంలో ఐదు మంది స్టాంపు వెండర్లు లైసెన్సులను రద్దు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ కడప డిఐజి రామలక్ష్మి పట్నాయక్ స్థానిక కార్యాలయంలో ఈనెల 24న క్షేత్రస్థాయిలో విచారణ చేసి ప్రాథమిక సమాచారాన్ని సేకరించారన్నారు.ఇవే అంశాలను రిజిస్ట్రేషన్ శాఖ కమిషనరుకు నివేదించారన్నారు.కాగా బాధితులు వ్యక్తిగతంగా అందజేసిన ఫిర్యాదులను పూర్తిస్థాయిలో విచారించాలని జిల్లా రిజిస్ట్రారును డిఐజి ఆదేశించారు.స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆక్రమాలపై ఇటీవల బాధ్యతలు సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు.దీంతో ఇక్కడ ఆక్రమాల డొంక కదిలింది.

**బాధితులు నుంచి అందిన ఫిర్యాదులివే**

ఆస్తులు క్రయ,విక్రమదారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మార్కెట్ విలువలో ఒక్క శాతం లంచంగా ఇవ్వాల్సిందే.లేదంటే ఏదో విధంగా కొర్రీలు పెట్టి రిజిస్ట్రేషన్ వాయిదా వేస్తారు.డాక్యుమెంట్ రైటర్లతో పాటు కొందరు ప్రైవేటువ్యక్తులు హవా ఈ కార్యాలయంలో నడుస్తుంది. రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో స్లాట్ బుకింగును పట్టించుకో కుండా వీరు అధికారులతోపాటు సిబ్బందికి మామూలు చేర్చుతున్నారు. వెండర్లు స్టాంపులను అధిక ధరలకు విక్రమించి సొమ్ము చేసుకుంటున్నారు.భూములకు సంబంధించి ఈసీలను జారీ చేయడంలోనూ లంచం ఇస్తున్నట్లుగా డిఐజికి బాధ్యతలు ఫిర్యాదు చేశారు.భూములు,ఆస్తుల రిజిస్ట్రేషన్లలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు అందాయి.బి.కొత్తకోటలోని నివాసగృహాలు ఉన్న ప్రాంతా లను వాణిజ్య కేటగిరీలోకి మార్చి రిజిస్టర్లు చేస్తామని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని పట్టణంవాసి ఒకరు ఫిర్యాదు చేశారు.స్లాట్ బుకింగ్స్ చేసుకునేటప్పటికీ సాయంత్రం ఐదున్నర గంటలు వరకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని బాధ్యతలు ఫిర్యాదులో తెలిపారు.తమ ఆధీనంలో 70 ఏళ్లగా ఉన్న భూమిని వేరొకరి పేరుతో రిజిస్టర్ చేశారని,హంద్రీ–నీవా కాలువను కూడా అందులో కలిపేసారని స్థానికుడు తెలిపారు.తాకట్టులో ఉన్న తమ ఆస్తిని రిజిస్టర్ చేశారని ఒకరు న్యాయస్థానంలో ఉన్న భూమిని కూడా వేరొకరికి విక్రమించారని డిఐజి ఎదుట ఆవేదం వ్యక్తం చేశారు.భూములు మార్కెట్ విలువలను తెలియజేసే బోర్డులను ప్రదర్శించకపోవడంతో డాక్యుమెంట్ రైటర్ అడిగినంత ఇవ్వాల్సి వస్తుందని గుర్తు చేశారు.బాధితులు మూకుమ్మడిగా ఫిర్యాదులు చేయడానికి బట్టి చూస్తే అక్రమాలు ఉన్నట్లుగా కనిపిస్తుందని డీఐజీ వ్యాఖ్యాయించారంటే పరిస్థితి ఎలా ఉందో స్పష్టమవుతుంది.తొలుత ఫిర్యాదుదారులకు నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించిన నిజాలు నిగ్గు తేల్చాలని అన్నమయ్య జిల్లా రిజిస్ట్రారును డిఐజి ఆదేశించారు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీసీటీవీ ఫుటేజీను దస్త్రాలను పరిశీలించాలని సూచించారు.అవినీతిని తగ్గించడానికి ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానం అమలయేలా తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తన విచారణ నివేదికపై ప్రభుత్వం తదుపరి నిర్ణయం తీసుకుంటుందని డిఐజి రామలక్ష్మి పట్నాయక్ స్పష్టం చేశారు.ఇటీవల బి.కొత్తకోటలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన 1%అవినీతిపై ఉన్నత స్థాయి అధికారులు విచారణలో తేలిన వాస్తవాలు.ప్రైవేటు వ్యక్తులు వన్ పర్సెంట్ దందా,అధిక శాతం రైటర్ల వసూళ్లు,అధిక ధరలకు స్టాంపుల విక్రయాలపై డిస్టిక్ సబ్ రిజిస్టర్ రమణమూర్తి గురువారం బి.కొత్తకోట సబ్ రిజిస్టర్ ఆఫీస్ తనిఖీ చేసి నిర్వహించారు. ఇటువంటి సమస్యలు పునరావతం కాకుండా చూసుకుంటామని అలాగే రైటర్లపై ఉపయోగపడకుండా పత్రాలు పరిశీలించుకుని చెక్ బందులు రాసుకొని సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు వ్యాల్యూ వేపించుకొని రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకొని ఆన్లైన్ దార రిజిస్ట్రేషన్ ప్రక్రియ అవుతుందని ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తించి అదనపు డబ్బులు ఖర్చు చేసుకోకూడదని జిల్లా రిజిష్ట్రార్ రమణమూర్తి తెలిపారు.



# మదనపల్లి జిల్లా సాధనలో ఎమ్మెల్యే కృషి అమోఘం

■ కొనియాడిన ఒకటో వార్డు టిడిపి నాయకులు ■ ప్రజల సమక్షంలో షాజహాన్ బాషాకి ఘనసన్మానం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి జిల్లా సాధనలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషి అమోఘమని ఒకటో వార్డు టిడిపి నాయకులు కొనియాడారు.బుధవారం రాత్రి అమ్మచెరువుమిట్ట అరివేణి ఫంక్షన్ హాలు నందు వార్డు ఇంచార్జి కంచర్ల మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో ప్రజల సమక్షంలో ఘనంగా సన్మానించారు.ముందుగా శాసనసభ్యులకు పూలవర్షం కురిపిస్తూ స్థానిక ప్రజలుఅపూర్వస్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ డ్యాన్స్ రెడ్డెప్ప,రాగినేని రఘుపతి నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమలా మఠ్రి), తమ్మిశెట్టి రామకృష్ణ,గుత్తా హరికృష్ణ నాయుడు, కోన భాస్కర్, జాఫరన్నీషా, మహదేవ యాదవ్,ఎం.వేమయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి జిల్లా ఏర్పాటుకై ఎమ్మెల్యే షాజహాన్ బాషా శాసనసభలో తన గళం వినిపించారన్నారు. ముఖ్య మంత్రినారాచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి మంత్రి నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి జిల్లా ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే షాజహాన్ భాషలు మదనపల్లి ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతారని కొనియాడారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ చారిత్రాత్మకమైన మదనపల్లి జిల్లా ఏర్పాటు కావడంతో ఇక్కడి ప్రజలల్లో ఆనందం వెల్లి విరిసిందన్నారు.సుదీర్ఘ చరిత్ర కలిగిన మదనపల్లి జిల్లా ఏర్పాటు భాగ స్వామిని కావడం ఆనందంగా ఉందన్నారు. మదనపల్లి జిల్లా ఏర్పాట్లు అందరి కృషి ఉందన్నారు. మదనపల్లి జిల్లా సాకారం చేసిన సీఎం చంద్ర బాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబుకు ఇక్కడి ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు.అదేవిధంగా అందరి సహాయ,సహకారాలతో మదనపల్లి జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం

– మార్కెట్ యార్డ్ సమస్యల పరిష్కరించాలని వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 77 డిడిఓ కార్యాలయాలను చిత్తూరు డిడిఓ కార్యాలయం నుండి గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లి ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం హాజరై ఉప ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఆసియాలోనే అతి పెద్దదైన మదనపల్లి మార్కెట్ యార్డ్ సమస్యలు పరిష్కారం మరియు రైతులకు మంచి చేకూర్చే అంశాలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జంగాల శివరాం రాయల్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని,తాను అందజేసినవినతిపత్రంపై సానుకూలంగా స్పందించారన్నారు.మార్కెట్ యార్డ్ అభివృద్ధికి,టమోటా రైతుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని,రైతులకుఅండగా నిలవాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

# కోర్టు అనుమతితో గ్లోబల్ ఆసుపత్రి సీజ్

– వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి మహేంద్ర

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ దందా కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మదనపల్లె కేంద్రంగా గ్లోబల్ ఆసుపత్రిలో నిర్వహించిన కిడ్నీ రాకెట్ కేసులో ఇప్పటికే అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు,దయాలసిస్ టెక్నీషియన్స్ మెహరాజ్,బాలరంగడులను విశాఖ పట్టణానికి చెందిన పిల్లి పద్మ,సత్య,సూరిబాబు, కడపకు చెందిన ఓటి అసిస్టంట్లు కొండయ్య, సుమన్లను పోలీసులు అరెస్ట్ చేశారు.కిడ్నీ రాకెట్ దందాకు కేంద్రంగా నిలిచిన గ్లోబల్ ఆసుపత్రిని సీజ్ చేసేందుకు పోలీసులు కోర్టు అనుమతి కోరారు.కోర్టు నుంచి అనుమతి రావడంతో గురువారం డిఎస్పీ మహేంద్ర,సీఐలు మహ్మద్ రఫి,రాజారెడ్డి, ఎస్.ఐ రహీం,టీబి మెడికల్ అఫీసర్ డాక్టర్ శ్రీధర్లు వెళ్లి గ్లోబల్ ఆసుపత్రిని సీజ్ చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్లోబల్ ఆసుత్రిలో చట్టవిరుద్దంగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరగడంతో వైజాగుకు చెందిన యమున అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందేనన్నారు.ఈ కేసులో ఇప్పటికీ 8 మందిని అరెస్ట్ చేశామని,సర్జరీ చేసిన బెంగుళూరుకు చెందిన డాక్టర్ అనంద్ పార్థసారథి



పరారీలో ఉండడంతో గాలింపు చేపట్టామన్నారు. గ్లోబల్ ఆసుపత్రిలో సర్జరీకి ఉపయోగించిన పరికరాలను ఎఫ్ఎస్ఎల్ కు పంపి,ఆఫరేషన్ థియేటరును సీజ్ చేశామన్నారు.ఈ కేసులో సంబంధం ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.అన్ని కోణాల్లో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

# సంబేపల్లి బస్ స్టాప్‌లో బస్ ఆపలేదంటూ ప్రయాణికుల ఆవేదన



**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** సంబేపల్లి బస్ స్టాప్ లో రాయచోటి డిపో కి చెందిన 56 34 నెంబర్ గల బస్సు సంబేపల్లి బస్టాప్ నందు ఆపకుండా వెళున్నారంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాయచోటికి చెందిన ఆర్టీసీ బస్సు తిరుపతి నుండి రాయచోటికి వస్తుండగా సంబేపల్లి బస్టాప్ వద్ద కొంతమంది ప్రయాణికులు నిలబడి ఆపగా నిలపలేదని తెలిపారు. అందులో కొంతమంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పిస్తున్నారని ఉద్దేశంతో ఆర్టీసీ డ్రైవర్లు బస్సుల్లో ఖాళీ ఉన్న ఆపుకున్నా వెళ్తున్నారని మహిళా ప్రయాణికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు సదరు బస్సులో స్థలం ఉన్నప్పటికీ ఆపుకున్నా వెళ్లడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సంబేపల్లి బస్ స్టాప్ నందు ఎక్స్ప్రెస్ ఆర్టీసీ బస్సులను సక్రమంగా నిలపడం లేదని ప్రయాణికులు తెలుపుతున్నారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు డ్రైవర్ పై చర్యలు గైకొని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా స్టేజి ఉన్న స్థలంలో ఆపాలని కోరారు .

# దిత్వ తుఫాను ప్రభావంతో ఊటుకూరు- కొండపల్లి మధ్య రాకపోకలు బంద్

– రాజంపేట తహశీల్దార్ పీర్ మున్ని ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించిన ఊటుకూరు విఆర్ఓ శివరాజా




**రాజంపేట రూరల్ ,మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా దిత్వా తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో శేషాచలం అడవుల నుండి జాలు వారుతున్న భారీ వరద నీరు కారణంగా పుల్లంగేరు ఉప్పొంగింది. దీంతో రాజంపేట మండలం పోలి , ఊటుకూరు చెరువులకు భారీ ఎత్తున నీరు చేరుతున్నాయి . ఈ కారణంగా పుల్లంగేరు నీరు పోలి చెరువుకు చేరుతున్న క్రమంలో ఊటుకూరు – కొండ్లపల్లె ప్రధాన రహదారి పైనుండి నీరు ప్రవహిస్తున్నాయి. భారీ ఎత్తున నీరు ప్రవహిస్తునడంతో ఊటుకూరు వీఆర్వో శివ రాజా, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పంచాయతీ సిబ్బంది అచ్యుత్ సాయి, వీఆర్ఐలు లు రోడ్డుకు అటుపక్క ఇటుపక్క హెచ్చరిక బోర్డులో ఏర్పాటు చేయించి ఎవరు వాగు దాటకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రోడ్డు పైనుండి నీరు ప్రవహిస్తూ రాకపోకలు నిలిచిపోవడంతో కొండ్లపల్లి, కుప్పవారిపల్లి ఇలా ఐదారు గ్రామాలకు రాకపోకలు పూర్తిగానిలిచిపోయాయి.దీంతో అటు ఇటు వెళ్లలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రభావం ఇంకా ఎన్నిరోజులు ఉంటుందో చూడాలి.



# కానరాని కోన- కలకడ రోడ్డు



**కలకడ, మేజర్ న్యూస్ :** కానరాని కోన,కలకడ రోడ్డు కలకడ నుంచి కోన నడిపించర్ల,చెర్లోపల్లి మీదుగా గుర్రంకొండకు వెళ్ళు రోడ్డుకు,రోడ్డు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగి రోడ్డు పై కీ చెట్లు వాలి పోవడం వళ్ళ రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండటం వల్ల రోడ్డు కనిపించడమే లేదని స్థానికులు వాపోయారు. ఆర్టీసీ బస్సులు ఈమార్గంలో రెండు వస్తున్నాయి రెండు బస్సులు ఎదురు పడిన సందర్భాలలో క్రాస్ అవ్వడానికే చాలా ఇబ్బందిగా ఉందని, మలుపులు ఎక్కువగా ఉండటం వల్ల చెట్లు ఏపుగా పెరిగిపోవడం వల్ల రోడ్డు ముందర ఏ వెహికల్ వస్తుందో కనపడటం లేదని ఈ రోడ్లో వాహన చోదకులకు చాలా సార్లు యాక్సిడెంట్లు జరిగాయని చాలామంది తీవ్రంగా గాయ పడ్డారని స్థానికులు ఆవేదన వ్యక్తపరిచారు.బస్సులు నడపాడాలంటేనే చాలా ఇబ్బందికరంగాఉందని ఆర్టీసీ డ్రైవర్లు,వాహనచోధకులుస్థానికులు వాపోయారు. రోడ్లకు సంబంధించిన అధికారులు దీనిపైన వెంటనే స్పందించి రోడ్డు సమస్యనుపరిష్కారం చేయాలని స్థానికులు వాహన చోదకులు కోరుచున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లోని అరటి రైతులు చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు

పార్లమెంట్ సభ్యులు పీవీ మిథున్ రెడ్డి

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఒక టన్ను అరటి పండ్ల ధర గతంలో 25,000 రూపాయలు ఉండేది. ఇప్పుడు కిలో 50 పైసలు మాత్రమే పలుకుతోంది. ఈరోజుల్లో 50 పైసలకు బిస్కెట్ లేదా అగ్గిపెట్టె కూడా రాదని పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి పార్లమెంట్లో ప్రసంగించారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ పంట కోయడానికి అయ్యే ఖర్చు కూడా రైతులకు ఇప్పుడు ఆంధ్రాలో రావడం లేదు.వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో రైతులకు ఉచిత పంటల బీమాతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే వారని,అలానే అరటి పంట రవాణా కోసం ప్రత్యేక రైళ్లను కూడా ఏర్పాటు చేశారన్నారు.ఇప్పుడు ఆ సాయం కనిపించడం లేదనిసభ ద్వారా ప్రభుత్వాన్ని ఏం డిమాండ్ చేస్తున్నానంటే? ఉచిత పంటల బీమాతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. అలానే అరటి పండ్లను రవాణా చేయడానికి ఆంధ్రప్రదేశ్ నుండి రైళ్లను ఏర్పాటు చేయాలని అన్నింటి కంటే ముఖ్యంగా అరటి రైతులకు తక్షణమే కనీస మద్దతు ధర ప్రకటించాలి.ముఖ్యంగా నా నియోజకవర్గం రైల్వేకోడూరు ప్రాంతం అరటి రైతులకు ఒక కేంద్రం లాంటిదని,కేంద్ర బృందం కూడా అక్కడికి



వచ్చిరైతులకష్టాలను చూడాలన్నారు, భవి ష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నానని పార్లమెంట్లో పీవీ మిథున్ రెడ్డి ప్రసంగించారు.

# వెలుగు సంస్థలో ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

■ ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా ■ అపూర్వ స్వాగతం పలికిన వెలుగు సెక్రెటరీ ఉదయ మోహన్ రెడ్డి





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు ప్రత్యేక పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ విచ్చేయగా చిన్నారులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెలుగు వార్డెన్ స్వీటీ మాట్లాడుతూ ఎన్నో స్వచ్ఛంద సంస్థల పోరాటం చేసిన ఫలితంగా మదనపల్లెను జిల్లాగా తరతరాలకు బహుమతిగా ఇచ్చిన మదనపల్లి జిల్లా ఏర్పాటులో ఎమ్మెల్యే సహకారం అమోఘమని కొనియాడారు. అన్ని స్వచ్ఛంద సంస్థల తరపున మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు వెలుగు సంస్థ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ వెలుగు కార్యకలాపాలను అందరికి తెలియజేస్తూ వెలుగు సంస్థకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉన్న రోడ్డును,వెలుగు సంస్థకు వెళ్లే దారిలో డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని కోరారు. వృద్ధాశ్రమం సోషల్ వర్కర్ గీత మాట్లాడుతూ వెలుగు వృద్ధాశ్రమంయొక్క కార్యకలాపాలను తెలియజేస్తూ ఇంకా చాలా మంది వృద్దులు వెలుగు వృద్ధాశ్రమంలో ఆశ్రయం కలిపించవలసినదిగా వస్తున్నారని, స్థలంలేక చేర్చుకోలేకపోతున్నామని,రేకుల రూముకిపైన స్లాబ్ వేసినచో మరికొంతమందికి ఆశ్రయంకలిపించవచ్చునని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంతో మంది దివ్యాంగులకు ఆశ్రయం కలిపిస్తున్న వెలుగు సంస్థకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వెలుగు సంస్థకు ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తామని తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రతి చిన్నారుల మొహంలో తెలియని వెలుగు ఉందని,అదే వీరు బయట ఉంటే వారినిచూడడానికికూడాచాలనిస్పృహతో ఉంటారనితెలిపారు. వెలుగు సంస్థ దివ్యాంగులు మరియు వృద్ధుల జీవితాలలో వెలుగును నింపుతున్న సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరంవెలుగు బధిరులకు హియరింగ్ ఎయిడ్స్,శారీరక వైకల్యంతో బాధపడుతున్న చిన్నారులకు వీల్ చైర్లను అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన చిన్నారులకు సర్టిఫికెట్ మరియు బహుమతులు అందచేశారు. వెలుగు చిన్నారులు,సిబ్బందికి శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టీడీపీ నాయకులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,డ్యాన్స్ రెడ్డెప్ప,గట్టు చంద్రశేఖర్‌నాయుడు,వెలుగుసెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి,ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి,వెలుగు వృద్ధాశ్రమంసుపరెంటెండెంట్ఎం. ఉదయ్ కుమార్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసీ మెంబర్ సుజాత ,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,టిడిపి పట్టణ ఉపాధ్యక్షు లు వెలుగు చిన్నారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు జిల్లాల సరిహద్దు ప్రాంతాల వంక ఉధృతను పరిశీలించిన సబ్ కలెక్టర్



**చిట్వేలి మేజర్ న్యూస్ :** చిట్వేలే నుంచి రాపూర్ వెళ్లే రెండు జిల్లాల సరిహద్దు వద్ద ఉన్న చెక్ పోస్ట్, ప్రాంతాలను ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డుపై నీటి ప్రవాహాన్ని గురువారం, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. రాకపోకలకు ఇబ్బందిని గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకుఆమెఆదేశించారు. ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్‌నరేంద్ర,రోడ్డు పరిస్థితులను సబ్ కలెక్టర్కు వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైనఏర్పాట్లుచేయాలని ఆమె సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసంబంధితఅధికారులకుఆదేశాలు అందించారు. తుఫాను కారణంగా ఎక్కడైనా ఆస్తి నష్టం, ప్రాణనష్టం,జరగకుండాగట్టిఏర్పాట్లు తీసుకోవాలని అధికారుల కామ సూచనలు అందజేశారు. వర్షం పెరిగేకొద్దీకి వంకలు ఉధృత పెరిగే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లలో అధికారులు ఉండాలని ఆమె అధికారులకు తెలియజేశారు. సంబంధిత శాఖపరమైన అధికారులతో ముందుగా ఆమె సమీక్ష నిర్వహించారు. లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు వివరాలను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్ కుమార్, ఏ ఎస్ ఐ వెంగయ్య, రెవెన్యూ అధికారి సుధాకర్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని వాజపేయి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

– బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతి జిల్లాలో శ్రీకారం చుట్టారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి మదనపల్లె పట్టణం నందు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా 14వ తారీకు జరుగబోయే విగ్రహావిష్కరణకు గురువారం అన్నమయ్య సర్కిల్ వద్ద శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ సుపరిపాలన,ఆర్థిక వ్యవస్థని గాడిని పెట్టడం,టెలి కమ్యూనికేషన్ వ్యవస్థలని అభివృద్ధి చేసి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలకు అనుసంధానం చేసిన రాజనీతిజ్ఞుడు వాజాపేయి అని కొనియాడారు. సుపరిపాలన యొక్క అర్థం తెలిసి వచ్చేలా పరిపాలన అందించి ఫోక్రాన్ అణు పరీక్షల ద్వారా భారతదేశం యొక్క శక్తిని ప్రపంచానికి చాటిన నేత,అలాగే ఐటీ రంగం విదేశీ విధానంలో భారతదేశం యొక్క కీర్తిని రెపరెపలాడించి అమెరికా ఆంక్షలు సైతం లెక్క చేయకుండాస్వావలంబనదిశగాపరిపాలన సాగించిన వాజపేయికి మదనపల్లితో ఉన్న అనుబంధం దృష్ట్యా మదనపల్లి తంబళ్లపల్లి నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున విగ్రహావిష్కరణ కార్యక్రమానికి 14వ తేదీ విచ్చేయవలసిందిగా ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి,యల్లంపల్లి ప్రశాంత్,విజయభారతి విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్. సేతు,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి సీనియర్ నాయకులు జెట్టి కృష్ణయ్య వర్మ,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,బిజెపి నాయకులు జబ్బల శ్రీనివాసులు, బర్నేపల్లి రవికుమార్,బండి ఆనంద్,భువనేశ్వరి సత్య,చిత్తలూరి శ్రీరాములు,పిల్లస్వామి నాయక్, మఠంకిరణ్ కుమార్,తరిగొండ వెంకటరమణారెడ్డి, కొండయ్య,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో చురుకైన పాత్ర పోషిస్తున్న నాగమణి

– పుట్టినరోజు వేళ ఆ పార్టీ నాయకుల ప్రశంసలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సీపీకార్యక్రమాలలో మదనపల్లి మున్సిపల్ఏరియాసెక్రెటరీనాగమణిచురుకైనపాత్ర పోషిస్తున్నారని వైసిపి నాయకులు ప్రశంసించారు. గురువారం అవెన్యూ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహమద్ ఆదేశాల మేరకు నాగమణి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వైసిపి రాష్ట్ర మహిళ విభాగం కార్యదర్శి బీరంగి రేవతి,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,నరసింహులు నాయుడు,హబీబ్,పద్మప్రియా రెడ్డిలు కేక్ కట్ చేసి,శాలువా పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పార్టీ కార్యక్రమాలను నాగమణి చురుకుగా నిర్వహిస్తూ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్‌ప్రశంసలుఅందుకుంటోందన్నారు. అందరినీఆప్యాయంగా పులకరించే మనస్తత్వం కలిగిన నాగమణి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరంనాగమణిమాట్లాడుతూతనపైఅభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,ఇతర నాయకులు కార్యకర్తలు, మహిళనాయకులకుపేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నానన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు,నిస్సార్ అహ్మద్ ఆదేశాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. 2029లో వైఎస్ఆర్సిపి గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన ఆమె స్పష్టం చేశారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని నాయని చెరువు పల్లి గ్రామంలో వారం రోజులుగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ చివరి రోజు అభినందన కార్యక్రమాన్ని దత్తత గ్రామమైన నాయని చెరువుపల్లి ఎంపీపీ పాఠశాలలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ స్థానిక సర్పంచ్ అరుణమ్మ ఎన్ఎస్ఎస్పి ఓఎస్ శివరామయ్య మరియు విద్యార్థులు గ్రామ ప్రజల సమక్షంలో పిల్లల ఆటల పాటలతో ఘనంగా అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అభినందన కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవ ద్వారా దేశాన్నిఏకీకృతంచేయడం,సమాజం నుండి నేర్చుకోవడానికి నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి,భారతదేశ సంస్కృతి మరియు చరిత్ర గురించిఅవగాహనపెంచుకోవాలన్నారు. సర్పంచ్అరుణ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా క్రమశిక్షణతో పిల్లలు చక్కగా పనిచేశారని కొనియాడారు. అనంతరంఎన్ఎస్ఎస్పిఓఎస్శివరామయ్యకార్యక్రమనిర్వహణకు సహకరించిన వెంకట్రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, గ్రామ ప్రజలకు జూనియర్ కళాశాల తరపున సహోధ్యాపక అధ్యాపకునులకు పిల్లలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సుండుపల్లి సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె.యం. హుస్సేన్

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె.యం. హుస్సేన్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించరు. ప్రజా సేవలో అంకితభావం, క్రమశిక్షణ, నేరాలపై కఠిన విధానంతో పని చేసే అధికారిగా హుస్సేన్ ఇప్పటికే మంచి గుర్తింపు సాధించారు. మండలంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉండేలా పోలీస్ సేవలను మెరుగుపరచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
5 డిసెంబర్ 2025

## తాడివాండ్లపల్లె ప్రజలకు సహాయ సహకారాలు అందించిన వై ఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు మండలం విపిఆర్ కండ్రిక పంచాయతీ అయ్యవారిపల్లి తాడివాండ్లపల్లె పల్లె చుట్టుపక్కల ఉన్న వాగులు వంకలు చెరువులు నిండి ఆ నీళ్లంతా ఊరు మీద ప్రవహించడంతో అక్కడ ఉన్న ప్రజలు ఆందోళన చెందినారు గతవారం నుంచి పడుతున్న వర్షంకు అధికారులు స్పందించకపోవడంతో గ్రామ ప్రజలు వైయస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి కి సమాచారం చెప్పగానే వెంటనే ఆయన స్పందించి అక్కడికి కావలసిన జెసిబిలు ట్రాక్టర్లు పంపించి పొంగి పోరులుతున్న నీటిని చెరువులకు కాలువలకు మళ్లించడం జరిగినది. వైయస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజ రెడ్డి మీ కు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా కూడా నేను చేస్తానని మాట ఇవ్వడం జరిగినది. అంతేకాకుండా అక్కడ ఉన్న ప్రజలందరూ కలసి రామిరెడ్డి ధ్వజారెడ్డి నీ అభినందించడం జరిగినది ఆయనకు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము అని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కుంచెం హరి వార్డు మెంబర్ ,పలిగల వెంకటేశు, చంటి, నాగరాజు, కిరణ్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలి

### నరవకట్టపల్లి మాజీ ఎంపీటీసీ నరసింహ



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట మరియు ప్రాచీన సిద్ధవటం కోట ఉండే ప్రదేశం సిద్ధవటాన్ని నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను అన్న మయ్య జిల్లాలో విలీనం చేయడంతో రెండు మండలాల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది ఈ రెండు మండలాల్లోని ప్రజలు వారిని కడప జిల్లాలోని కొనసాగించాలంటూ ఒంటిమిట్ట సిద్ధవటం ప్రజలు కోరుతున్నారని ఈ రెండు మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని ఒంటిమిట్ట మండలంలోని నరకటి పల్లి తెలుగుదేశం పార్టీ మాజీ ఉపసర్పంచ్ నరసింహ అంటూ ఒంటిమిట్ట సిద్ధవటం ప్రజలు కడపకు పోవాలంటే 30 కిలోమీటర్లు మాత్రమే ప్రయాణం చేయాలి అదే అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లాలంటే వంద కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాల్సి వస్తుందని ఈ రెండు మండలాల ప్రజలకు ఏ పనులు కూడా అందుబాటులోకి రావని ఆయన అన్నారు. ఈ రెండు మండలాలను కూడా కడప జిల్లాలోనే ఉంచాలని ఒంటిమిట్ట సిద్ధవటం ప్రజలు కోరుతున్నారని నరవుకట్టుపల్లి తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ నరసింహ అన్నారు.

## మండల నిధులు( గ్రాంట్స్) సద్వినియోగం అయ్యేలా చూడాలి

**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధికి కేటాయించిన నిధులు సద్వినియోగం అయ్యేలా చూడాలని మండల అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీలక్ష్మి తెలిపారు.మండలపరిషత్‌సభాకార్యాలయంలో ఎంపీటీసీలచే తీర్మానం చేశారు. ఎంపీటీసీలకుకేటాయించినఅభివృద్ధినిధులు సద్వినియోగం కాకుండా అడ్డుకోవడంసమంజసం కాదన్నారు మండల పరిషత్ నిధులు వేరే పనులకుఉపయోగిస్తేఊరుకునేది లేదన్నారు.అవసరమైతే కోర్టుకైనావెళ్తా మని తేల్చిచెప్పారు.మండలఅభివృద్ధికిఎప్పుడుసిద్ధమేనన్నారు మండలానికి అదనపునిధులుమంజూరుచేయించిఅభివృద్ధిచేస్తేఅందరము సంతోషిస్తామన్నారు.




## వికలాంగులకు స్ఫూర్తిగా ఆశ కిరణంగా నిలిచిన ఉపాధ్యాయుడుగా నల్లగొండు హరినాథ రెడ్డి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్** : ఒంటిమిట్ట మండలంనేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం శరీరానికి ఉన్న వైకల్యం మనసు బలహీనతగా మారకూడదని తన జీవితంతో నిరూపించిన వ్యక్తి నల్లగొండు హరినాథ రెడ్డి. ఒంటిమిట్ట మండలం, పోలు బుచ్చయ్యగారిపల్లి గ్రామానికి చెందిన ఆయన ఒక పేద రైతు కుటుంబంలో జన్మించారు. తండ్రి నరసింహారెడ్డి, తల్లి సుబ్బరత్నమ్మ కష్టపడి జీవించే సాధారణ రైతుకూలీలు. చిన్నతనంలోనే పోలియో బారిన పడి రెండు కాళ్లు పూర్తిగా పనిచేయని స్థితికి చేరుకున్న హరినాథ రెడ్డి జీవితం ఎన్నో సవాళ్లతో నిండిపోయింది. తల్లి తండ్రుల శ్రమ ఫలితంగా వచ్చిన కొద్ది ఆదాయంతోనే చదువు కొనసాగించాల్సి వచ్చినా, ఏనాడు కూడా నిరాశకు లోనుకాలేదు. “నేను బ్రతకాలి%ాె% ఎదగాలి%ాె% నా మీద నమ్మకం పెట్టుకున్నవారికి నిరూపించాలి” అన్న దృఢసంకల్పంతో ముందుకు సాగారు. ఈ రోజు అదే హరినాథ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా వందలాది విద్యార్థులకు మార్గ దర్శిగా, వేలాది వికలాంగులకు స్ఫూర్తిగా, సమాజంలో ఒక ఆశాకిరణంగా నిలిచారు. ప్రస్తుతం ఆయన ఒంటిమిట్ట మండలం పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇది ఒక వ్యక్తి చరిత్ర మాత్రమే కాదు లక్షల మందికి ప్రేరణనిచ్చే జీవన గాథగా మారింది.“చదువే నా బలం”– సవాళ్ల మధ్య సాగిన విద్యాభ్యాసం పోలియో ప్రభావంతో కాళ్లు పనిచేయకపోయినా, చదువు మాత్రం ఆగకూడదని చిన్న వయస్సులోనే నిర్ణయించు కున్నారు. పొలాల్లో పనిచేసే తల్లిదండ్రుల మధ్య పెరిగిన ఆయన, చదువు ద్వారానే తన భవిష్యత్తు మారుతుందని విశ్వసించారు. ప్రతిరోజూ అనేక శారీరక, మానసిక కష్టాలను ఎదుర్కొంటూ పాఠశాలకువెళ్లారు.ఇతరుల సాయం, క్రచ్చీలు, కొన్నిసార్లు శ్రమతో కూడిన ప్రయాణం..ఇవేవీ ఆయనను ఆపలేకపోయాయి. విద్యాభ్యాసంలో రాణిస్తూ ఒక్కో మెట్టు ఎక్కుతూ చివరకు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. ఇది ఒక సాధారణ విజయం కాదు… ప్రతి వికలాంగ విద్యార్థికి బలమైన దారి చూపే అసాధారణ విజయం.ఉపాధ్యాయ వృత్తిని సేవగా మార్చుకున్న గురువు ఉపాధ్యాయుడిగా నియమితులైన తర్వాత కూడా హరినాథ రెడ్డి తన బాధను, తాను ఎదుర్కొన్న ఇబ్బందులను మరచిపోకుండా తనలాంటి పిల్లలకు ధైర్యాన్ని అందించడం లక్ష్యంగాపెట్టుకున్నారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, జీవితంలో స్పష్టమైన లక్ష్యం ఉండాలని చైతన్యం కలిగించడం, వికలాంగ విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రోత్సాహం ఇవ్వడం, ఉపాధ్యాయ సంఘాలలో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం ఆయన దినచర్యలో భాగంగా మారింది. అందుకే గ్రామస్థులు, విద్యార్థులు, సహ ఉపాధ్యాయులు ఆయనను ఎంతో గౌరవంగా చూస్తున్నారు. “ఉత్తమ ఉపాధ్యాయుడి” అవార్డుతో గౌరవం హరినాథ రెడ్డి చేస్తున్నసేవలను గుర్తించిన ఆకేపాటి అమర్నాథరెడ్డి ఫౌండేషన్ ఆయనకు “ఉత్తమ ఉపాధ్యాయుడు” అవార్డును ప్రదానం చేసింది. ఈ అవార్డు ఒక వ్యక్తికి పరిమితమైన గౌరవం కాకుండా, వందలాది వికలాంగుల్లో “మేమూ గెలవగలము” అనే నమ్మకాన్ని కలిగించిన గుర్తింపుగా మారింది. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవానికి గొప్ప సందేశం ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ వికలాంగుల దినోత్స వాన్ని జరుపుకుంటారు.ఈరోజువికలాం గుల హక్కులు, సమాన అవకాశాలు, గౌరవం గురించి ప్రపం చానికి చాటి చెప్పే రోజు. అయితే మాటలకన్నా, కార్యాచరణే గొప్ప సందేశాన్ని ఇస్తుంది. ఆ సందేశమే హరినాథ రెడ్డి జీవితం. శరీరం పనిచేయకపోయినా మనసు బలంగా ఉంటే చాలు…కాళ్లు లేకపోయినా కలలు ఆగవు… సంకల్పం ఉంటే సమాజం కూడా అంగీకరిస్తుందిఅనేసత్యానికి ఆయనే ప్రతిరూపం. యువతకు – విద్యార్థులకు – వికలాంగులకు ఓ పిలుపుఈ రోజుల్లో చాలామంది చిన్న సమస్యలకే నిరాశకు లోనవుతున్నారు. కానీ హరినాథ రెడ్డి జీవితాన్ని చూడాలి. పేద రైతు కుటుంబంలో పుట్టి, పోలియో వంటి తీవ్రమైన వ్యాధిని ఎదుర్కొని కూడా ఆయన ఓడిపోలేదు. “నా కంటే ఎన్నో సమస్యలు ఎదుర్కొన్న ఆయన గెలిచాడు. మరి నేను ఎందుకు ఓడిపోవాలి?” అనే ఆలోచన ప్రతి యువకుడిలో రావాలి. ఆ ఆలోచన వచ్చిన రోజున సమాజం మారుతుంది, దేశం బలపడుతుంది.

## మదనపల్లెలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఏర్పాటు

▪ ప్రారంభించిన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ▪ సమర్థవంతంగా సేవలు అందించాలని సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : పంచాయతీ వ్యవస్థను మరింతగా బలోపేతం చేయడానికే డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు.గురువారం సివిల్ఆర్సి భవనం నందు డిఎల్డిఒ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఇందులో భాగంగా అధికారులు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీ పరిసర గ్రామపంచాయతీలు మరింత ఆర్థిక పరిపూర్ణ సాధించే విధంగా కార్య దర్శులు సమర్థవంతంగా సేవలు అందించాలని స్పష్టం చేశారు.పన్నులు వసూళ్ళ,బాధ్యతలు నిర్వహించడంలోనూ కార్యదర్శులు చట్ట బద్ధంగా ముందుకెళ్లాలన్నారు.అయితే కొన్ని చోట్ల సర్పంచులు ప్రమేయంతో నిధుల దుర్వినియోగం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు మెరుగైన,నాణ్యమైన సేవలు అందాలంటే పంచాయతీలలో వనరులు ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అప్పుడే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వవచ్చునని సూచించారు.డివిజనల్ డెవలప్మెంట్ అభివృద్ధి అధికారి రాక ద్వారా సమస్యలు త్వరిత గతిన పరిష్కారం చేయడానికి అవకాశం ఉండటమే కాకుండా క్షేత్రస్థాయిలో పనితీరు పర్యవేక్షించే వెసులుబాటు కలుగుతుందని చెప్పారు.గ్రామ పంచాయతీలు స్వయం సమృద్ధి సాధించే విధంగా అన్ని రకాల వనరులను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్ఠ సాధించ గలిగితే అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తిచేసుకునే వీలు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్,పంచాయతీ కార్యదర్శులు,ప్రభుత్వ అది కారులు,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ కుమార్ చౌదరి,టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటరమణ,పెంచుపాడు స్వామి,పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.



## స్క్రబ్ టైపస్ పై ఆందోళన అవసరం లేదు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లక్ష్మీ నరసయ్య

**రాయచోటి, మేజర్‌న్యూస్ :** స్క్రబ్ టైపస్ వ్యాధిపై ఆందోళన అవసరం లేదని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లక్ష్మీనరసయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం “స్క్రబ్ టైపస్” కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెంద వలసిన పని లేదని, ప్రస్తుతం మన జిల్లా పరిధిలో ఇప్పటికి 289 నమూనాలు సేకరించామని ఇందులో కేవలం ఇప్పటికి 39 పాజిటివ్ కేసులుమాత్రము వచ్చాయన్నారు. ఈ వ్యాధి తీవ్రమైనది కాదని ఇందుకు సంబందించిన మందులు అందు బాటులో ఉన్నాయన్నారు. ఈ వ్యాధిని సకాలంలో గుర్తించి సకాలంలో చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ వ్యాధి “ ఓరియంటియ సట్సు గముషి అనే బ్యాక్టీరియా” ఎక్కువగా పొడి పొలాలు, దట్టమైన పొదలలో ఉండి ఛిగ్గర్ మైట్ లార్వా కాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు. ఇది కుట్టిన చోట నలుపు రంగు లోకి మారి మచ్చ గా ఏర్పడుతుందని దీని వల్ల అధిక జ్వరం, తలనొప్పి, అధిక నొప్పులు, వైరల్ జ్వరంగా మారె అవకాశాలు ఎక్కువ కావున మూడు రోజులుగా పై బడి ఉంటే సమీపంలో ఉన్న ఆరోగ్యకేంద్రంకివెళ్లి సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధి నయం అవుతుందన్నారు. దీనిపై ప్రత్యేక ఎపెడమిక్ విభాగం ఉందని ఈ విభాగం ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారని ప్రజలు పొదలు ప్రాంతాలును నివారించడము రక్షణ దుస్తులు ధరించడం కీటక నాసిని మందులు వాడకముపై ఎపెడమిక్ బృందాలు అవగాహనా కల్పిస్తున్నామన్నారు. ప్రజలు సహకారంతో స్క్రబ్ టైపస్ ప్రమాదాన్ని త్వరిత గతిన తగ్గించవచ్చు అన్నారు.వైద్యసిబ్బందిప్రతి గ్రామములో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలుకి అవగాహనా కల్పిస్తూ ముందుజాగ్రత్తలుతీసుకోవాలని సూచించారన్నారు

# భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

### బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు



**పీలేరు, మేజర్‌న్యూస్:** భారతీయ అంబేద్కర్ సేన బాస్ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఈనెల 20,21 వ తేదీన విజయవాడ కేంద్రంగా జరిగే బాస్ రాష్ట్ర మహాసభలకు బాస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నేడు పీలేరులో స్థానిక బాస్ కార్యాలయం నందు బాస్ నాయకులు గుండ్లూరు రవీంద్ర అధ్యక్షతన జరిగిన బాస్ ముఖ్య నాయకుల సమావేశానికి బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేసిఈనెల20,21తేదీల్లో విజయవాడలో జరుగు రాష్ట్ర మహాసభల విషయంపై బాస్ నాయకులతో చర్చించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ అంబేద్కర్ మహానీయుడుస్వప్నించినకుల నిర్మూలన- స్టేట్ సోషలిజం సాధించడానికి,బౌద్ధసాంస్కృతికజీవనం- రాజ్యాధికారం లక్ష్యంగా 2012 డిసెంబర్ 20 తేదీన భారతీయ అంబేద్కర్ సేన ఆవిర్భవించిందని, దేశానికి జాతీయ గీతాన్ని అందించిన మదనపల్లిలో పురుడు పోసుకున్న భారతీయ అంబేద్కర్ సేన ఆనాటి నుంచి నేటి వరకు అంచెలంచలుగా ఎదిగి పలురాష్ట్రాల్లోవిస్తరించితన పదమూడేళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసి 14 వసంతంలోకి అడిగిడుతున్న సందర్భంగా బాస్ ఉద్యమ శ్రేణులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసి , బాస్ భవిష్యత్ పోరాటాలకు ఇంతకు మునుపు అందించిన సహకారం అందించాలని వీరు కోరారు. బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆదేశాల మేరకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, జాతీయ అంబేద్కర్ బ్యాంకు, భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, మూడు సెంట్లు ఇంటి స్థలం- పది లక్షల నిర్మాణ సాయం, సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చెయ్యాలని, బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని, వివిధ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, బౌద్ధ విహారాలు అను అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి డిసెంబర్ 20వ తేదీ వరకు బాస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించి అవగాహన కల్పించాలని బాస్ శ్రేణులకు వీరు పిలుపునిచ్చారు. డిసెంబర్ 20, 21వ తేదీల్లో విజయవాడలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందని కావున బాస్ ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పాలకుంటశ్రీనివాసులుపిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలోబాస్‌నాయకులుఎర్రబల్లి మల్లికార్జున, గుండ్లూరురవీంద్ర, దప్పేపల్లి ఆనంద్ కుమార్,పల్లె పోగు హరినాథ్, జనార్ధన్, రాజేంద్ర నాయక్, సురేష్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

### న్యాయమూర్తి జస్టిస్ అమర్ ఫరూక్



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ గురువారం స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తి దివ్యాంగుల చేత కేక్ కట్ చేయించి పంచిపెట్టివారినిమనసారాఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . దివ్యాంగులు ఎందులో తక్కువ కాదని వారిలో విద్యతోపాటు మానసిక ఉల్లాసం, శారీరిక దృఢత్వం పెంపొంది అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడవాలని ఆకాంక్షిం చారు. దివ్యాంగులపై వివక్ష చూపరాదని వారిని ప్రతి ఒక్కరు అందరితో సమానంగా ఆదరించాలని సూచించారు. అనంతరం పలు రకాల పోటీలలో రాణించిన దివ్యాంగులకు న్యాయమూర్తి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలుత్యాగరాజు,నాగసుబ్బరాయుడు,హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, టీచర్‌సాంబశివ,ఐఈఆర్టీ టీచర్లురేఖ , శ్రావణి, ఫిజియోథెరపీ సరళ, ఎంఆర్పి సుధాకర్, కేర్ టేకర్ నాగరత్నమ్మ, దివ్యాంగుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# చైతన్య స్వచ్ఛంధ సంస్థలో డాక్టర్ మంజునాథ్ బాబు జన్మదిన వేడుకలు

### - సంస్థకు నగదు,కంది పప్పు వితరణ - శాలువా,జ్ఞాపికతో సన్మానించిన సంస్థ యాజమాన్యం




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు గురువారం ఘనంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్ బాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.సంస్థకు విచ్చేసిన డాక్టర్ మంజునాథ్ బాబును వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,చిన్నారులు ఉపాధ్యాయ బృందం డాక్టర్ మంజునాథ్ బాబును కరతాలధ్వనుల మధ్య పుష్పగుచ్చాలతో ఆహ్వానించారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలను,పిల్లలు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుల యోగక్షేమాలను డాక్టర్ మంజునాథ్ బాబుకు వివరించారు.ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన (బాస్) వ్యవస్థాపకులు పిటీఎం శివ మాట్లాడుతూ భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఇప్పటి వరకూ జరిగిన 19 ఉచితగుండెవైద్యశిబిరాల్లోసుమారు 6వేల మందికి, రూ.5 వేలు విలువ చేసే పరీక్షలు ఉచితంగా చేసి, గుండె జబ్బులున్నట్లు నిర్ధారణ కాబడిన 626 మందికి ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసి,ప్రాణాలు కాపాడి,ప్రాణదాతగా పిలువబడుతున్న,ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.భారతీయ అంబేద్కర్ సేన సలహాదారులు రిటైర్డ్ ఎంఈఓ రెడ్డెప్ప,రిటైర్డ్ జైలర్ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ డాక్టర్ మంజునాథ్ బాబు కర్ణాటక రాష్ట్రం,కోలార్ ఆర్.ఎల్ జాలప్ప మెడికల్ కాలేజీలోని నారాయణ హృదయాలయ హార్ట్ సెంటర్ నందు ప్రముఖ గుండె వైద్య నిపుణులుగా వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు.డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యత హర్షించదగ్గ విషయమని కొనియాడారు.అలాగే డాక్టర్ మంజునాథ్ కేక్ ని కట్ చేసి పిల్లలకు పంచి పెట్టడంతోపాటు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు 15 కేజీల కందిపప్పు, పదివేలరూపాయలువితరణచేశారు. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితారాణి,డాక్టర్‌మంజునాథ్, నారాయణ హృదయాలయబృందానికి,రిటైర్డ్‌ఎంఈఓ రెడ్డప్ప,రిటైర్డ్ జైలర్ లక్ష్మీనారాయణలకు సంస్థ జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థచిన్నారులు,ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు, ఉపాధ్యాయబృందం,బాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన రాటకొండ గురుప్రసాద్

### - మదనపల్లె జిల్లా ఏర్పాటుపై కృతజ్ఞతలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మదనపల్లె జిల్లాసాధనసమితి సభ్యుడు, జ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత రాటకొండ గురుప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం సాయంత్రం అమరావతిలోని రాష్ట్ర సచివా లయం లో సీఎం చంద్రబాబును గురు ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు.జ్ఞానాంబిక విద్యాసంస్థల ద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి,వారి ఉజ్వల భవిష్యత్తుకు చేస్తున్న కృషిని ప్రశంసించారన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో 27వ జిల్లాగా ఏర్పాటు కానున్న మదనపల్లె అభివృద్ధికి ప్రభుత్వం సహాయ,సహకారాలు అందించాలని కోరడం జరిగిందన్నారు.మదనపల్లి జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని,నూతన జిల్లా అభివృద్ధికి అందరూ కృషి అవసరమని సూచించినట్లు ఆయన వెల్లడించారు.

# డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ఆఫీసు ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎంతో ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీజీ ఆశయాలైన గ్రామ స్వరాజ్యం నుభావవంతంగా ప్రతిబింబించేలా గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ చూపే ముఖ్య కార్యక్రమంగా డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ఆఫీసు , కార్యాలయాల ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 77 డీడీఓ కార్యాలయాలను ప్రారంభించిన ఈ వేడుకలో, 76 కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించగా, చిత్తూరు జిల్లా కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రత్యక్షంగా ప్రారంభించడం విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు శ్రీ అరవ శ్రీధర్ పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. గ్రామస్వరాజ్యంబలోపేతానికి, స్థానిక పరిపాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడానికి డీడీఓ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.గ్రామాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, ఆరోగ్యసేవలు, విద్య, పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఈ కార్యాలయాలు వర్క్‌ఫ్లోను వేగవంతం చేస్తాయని, ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతూ గ్రామీణ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.ఇక పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న 10 వేల పైగా ఉద్యోగుల ప్రమోషన్లనుమంజూరుచేయడం,అలాగే డీడీఓ కార్యాలయాల ప్రమాణాలను గ్రూప్ 1 స్థాయి అధికార పరిధికి పెంచడం ద్వారా గ్రామీణ పరిపాలనలో కొత్త యుగాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లాలోని స్థానిక నాయకులు పాల్గొని గ్రామాలు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది" అనే సూత్రాన్ని మరోసారి ప్రజలకు చేరవేశారు. అనంతరం రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లిన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ వినతి పత్రాన్ని కూడా సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి రాజంపేట ప్రాంతానికి అత్యంత ప్రాధాన్యమున్న అంశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్‌వివరించారు. ఈ సమావేశంలో ప్రధానంగా రాజంపేటనుఅన్నమయ్యజిల్లాకేంద్రంగా ప్రకటించాలి అనే ప్రజల బలమైన కోరికను ముందుకు తీసుకెళ్లి, ఇది స్థానిక పరిపాలన బలోపేతానికి, అభివృద్ధి వేగవంతానికి దోహదపడుతుందని శ్రీధర్ వివరించారు. ఈ డిమాండ్ సంవత్సరాలుగా ప్రజలు కలగంటున్న ఆశయమని స్పష్టం చేశారు.



# బఫర్ జోన్ అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టని మునిసిపల్ అధికారులు

### - ఏపీడీఎంఏ అసిస్టెంట్ కమిషనర్,డైరెక్టర్లకు ఫిర్యాదు

### - బీవైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం,కోమటివాని చెరువు బఫర్ జోన్ నీటి కాలువను ఆక్రమించి అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ బహుజన యువసేన (బీవైఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర అసిస్టెంట్ కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఏపీడీఎంఏ) కార్యాలయంలో డైరెక్టర్ లేని సమయంలో అసిస్టెంట్ డైరెక్టరుకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ కోమటివానిచెరువు బఫర్ జోన్‌లోనీటి కాలువను ఆక్రమించుకొని జరుగుతున్న అక్రమ నిర్మాణాల గురించిమున్సిపల్‌అధికారులకు సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అక్రమనిర్మాణాలపైచర్యలుతీసుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా గట్టిగా డిమాండ్ చేశారు.ప్రజల భద్రతకు ముప్పు కలిగించే ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని మరియు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే మండల సమావేశాలు






**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరించడానికి మండల సమావేశాలు నిర్వహిస్తున్నామని మండల అధ్యక్షురాలు ఆవుల నాగ శ్రీలక్ష్మి తెలిపారు. గురువారం ఎంపీడీవో సభా కార్యాలయం నందు ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల మండల సమావేశాలు వాయిదా పడుతూ వచ్చాయన్నారు. మండలంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలన్నారు. మండలంలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే చెరువులు నిండాయని ఇంకా 35 చెరువుల్లోకి నీరు చెరలేదన్నారు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాదైనా కరువు మండలంగా సంబేపల్లి మండలాన్ని ప్రకటించేలా చూడాలన్నారు. ఇరిగేషన్ అధికారి మాట్లాడుతూ మండలంలో 65 చెరువులు ఉన్నాయని 30 చెరువులు నిండాయని 35 చెరువుల్లోకి నీరు చేరలేదన్నారు. ఉపాధి హామీలో కాలువల ద్వారా నిండని చెరువులకు నీరు నింపేలా చర్యలు తీసుకోవాలనికలెక్టర్ ఆదేశించారన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారి మాట్లాడుతూ ఆవాస్ యోజన కింద 2078 గృహాలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. డిసెంబర్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచారని అర్హత ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో ఇండ్లు మంజూరై పూర్తికాని గృహ నిర్మాణదారులకు బీసీ 50,000 ఎస్సీ ఎస్టీలకు 75000 అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులకు 9 గంటలు ఉచితంగా విద్యుత్తును ఏక కాలంలో అందిస్తున్నట్లు తెలిపారు. పీఎం సూర్య ఘర్ క్రింద సోలార్ పరికరాలను రాయితీతో అందిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 30 మినీ అంగన్వాడీలు 63 మెయిన్ అంగన్వాడి సెంటర్ లు ఉన్నాయని గర్భవతులకు బాలింతలకు పిల్లలకు సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ స్థలం లేక ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు స్థలాన్ని కేటా యిస్తున్నట్లు తెలిపారు. మోటకట్ల గ్రామంలో రీ సర్వే జరుగు

- అధికారులు ప్రజా ప్రతినిధులు సమావేశాలకు తప్పక హాజరు కావాలి
- సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయండి
- మండల అధ్యక్షురాలు ఆవుల నాగ శ్రీలక్ష్మి

తుందని గతంలో జరిగిన తప్పులను దృష్టిలో పెట్టుకుని రీ సర్వే పకడ్బందీగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. గతంలో జరిగిన రీ సర్వేలోని తప్పులను సరి చేస్తున్నామన్నారు. విద్య శాఖ ,వసతి గృహాలు, రవాణా శాఖ, మత్స్యశాఖ, హార్టి కల్చర్, అగ్రికల్చర్, పశుసంవర్ధక శాఖ తదితర శాఖలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి, జెడ్పిటిసి గొర్ల కవిత, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, సర్పంచులు సంఘ అధ్యక్షుడు చిదంబర రెడ్డి, ఉప మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు ఉదయ్ కుమార్ రెడ్డి, భూషణ్ రెడ్డి, మోహన్, అంచల రామచంద్ర, గుది అనసూయమ్మ, అలివేలమ్మ ఎంపీటీసీలు భద్రయ్య అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన నడుస్తున్న ఫ్లైఓవర్ పనులు





**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణంలో గతంలో చిత్తూర్ రోడ్డు మరియు మదనపల్లె రోడ్డు లలో ఫ్లైఓవర్ పనుల కోసంబాగున్న రోడ్లను పూర్తిగా తవ్వేశారు. పీలేరు పట్టణంలోని మదనపల్లి రోడ్డు చిత్తూరు రోడ్డులో చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తికాక పట్టణ ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకుగురైవుతు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్న పట్టించుకునే నాధుడే లేదని పీలేరు ప్రజలు వాపోతున్నారు. రోడ్ల దుస్థితి పై పీలేరు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పీలేరు పూర్తిగా బంద్ చేయాలన్న సంకల్పంతో నెలకొని ఉన్నారు. ప్రధానమైన కూడళ్ళు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టడంతో అక్కడ వాహనా దారులకు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితులలో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు గురి కావడమే కాకుండా రోజుకు యాక్సిడెంట్లు అవుతున్నాయి. ప్రజల ప్రాణాలు కూడా హరించి పోయే ప్రమాదలు ఉన్ననెలకొని ఉన్న కూడా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టులు కాన రాకపోవడంతో, ఇటు ఉన్నతఅధికారులుపట్టించుకోకపోవడంతో,పట్టణంలో ఫ్లైఓవర్ పనులు పూర్తికాక పోవడంతో ప్రజలు జీవనోపాధి వ్యాపారాలు అత్యవసర సేవలు అన్ని దెబ్బతింటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు ప్రజల శ్రేయస్సు పట్ల ప్రభుత్వంచూపుతున్ననిర్లక్ష్యాన్నిసహిస్తూఫ్లైఓవర్‌పనులను యుద్ధ ప్రాతిపరుతున్న తక్షణమే పూర్తి చేయాలని అంటున్నారు పీలేరు పట్టణానికి ఒక్కసారి ఉన్నతాధికారులు పాలకులు వచ్చి మదనపల్లె రోడ్డు చిత్తూరు రోడ్ల దుస్థితి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఒక్కసారి పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడవు తాయి రెండింటిఫ్లైఓవర్‌పనులుపూర్తికాకరోడ్లనుపూర్తిగా తవ్వేయడంతో వాహనాలకు ఇక్కట్లు అవుతున్నాయి పీలేరు ప్రజల ఆగ్రహంతో బంద్ ను పాటించాలన్న సంకల్పంఉన్నాకూడా ఉన్నతాధికారులు స్పందించి ఫ్లై ఓవర్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కనీసం సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతున్నారు

# మిట్స్ యూనివర్సిటీలో మహిళల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

– వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థినుల్లో చైతన్యం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు విమెన్ ఎంపవర్ మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో తమిళనాడుకు చెందిన స్త్రీ సాధికారికత భారతదేశం ఫెమీ – 9 సంస్థ ప్రతినిధులు మహిళల ఆరోగ్య పరిరక్షణ మరియు వ్యక్తిగత పరిశుభ్రత అనే అంశంపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కుప్పంకు చెందిన ఫెమి 9 – మేనుస్ట్రుల్ హైజీన్ ఎడ్యుకేటర్స్ అండ్ ఎంట్రప్రెన్యూర్స్ అనంత్.ఎం మరియు జయశ్రీ.కె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత్ మాట్లాడుతూ మెన్స్ట్రుయేషన్‌కు సంబంధించిన అలవాట్లు,సవాళ్లు,హైజీనిక్ పద్ధతులు, సురక్షిత శానిటరీ ఉత్పత్తుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మహిళలు,ముఖ్యంగా గ్రామీణ,వెనుకబడిన వర్గాల్లో ఉన్నవారు,శుభ్రమైన,గౌరవప్రదమైన విధంగా మెన్స్ట్రుయేషన్‌ను నిర్వహించుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే ప్రపంచ,దేశస్థాయి గణాంకాలు ప్రదర్శిస్తూ,మెన్స్ట్రుయేషన్‌పై ఉన్న అపోహలు, అవగాహన లోపం కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా భారతదేశంలో మహిళల క్యాన్సర్ కేసుల్లో పెరుగుదల ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.షణ్ముగ ప్రియ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం,వ్యక్తిగత పరి శుభ్రతపై ప్రతి యువతికి అవగాహనపెంపొందించాల్సినఅవసరాన్ని తెలియజేశారు. ఈకార్యక్రమంలోడాక్టర్ కె.వి. గీతాదేవి, కె.కవిత,ఎం.బి.ఏ ఎం.సి.ఏ మొదటి సంవత్సరం విద్యార్థినిలు,ఎన్.ఎస్.ఎస్‌వాలంటీర్స్ పాల్గొన్నారు.



# రేణిగుంట విమానాశ్రయంలో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రేణిగుంట ఎయిర్ పోర్ట్ నందు డిప్యూటీ సీఎం కు పలికిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ స్వాగతం పలికారు. గురువారంచిత్తూరుజిల్లా నందుడి,డి,ఓకార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రేణిగుంట ఎయిర్ పోర్ట్ కు విచ్చేశారు. వారికి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోకూటమినాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలి

చింతరాజుపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డే. వెంకటరమణ

**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట: రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడంతో రెండు మండలాల ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారిందని రెండుమండలాల్లోని మారిందని రెండుప్రజలు వారిని కడప జిల్లాలోనే సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యలయంలోనే ఒంటిమిట్ట మండల కార్యల యంలోనే కడప జిల్లాలోనేకొనసాగించాలని .ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడం ఆ రెండు మండలాల్లోని 95 శాతం ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. దీంతో మండలాల విభజాన పై ప్రజా తీర్పును రాష్ట్ర ప్రభుత్వం గౌరవించి విలీనం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కడప జిల్లాకు ఆధ్యాత్మిక కేంద్రాన్ని దూరం చేస్తున్నారు. కడప జిల్లాకు చెప్పుకోదగ్గ ఆధ్యాత్మిక కేంద్రం మన ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయం. అలాంటి రాష్ట్రం గుర్తింపు పొందిన ఏకైక ఆధ్యాత్మిక కేంద్రం ఉన్న ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లా నుంచి అన్నమయ్య జిల్లాలో కలిపితే కడప జిల్లా ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రాన్ని దూరం చేసినట్లే నని అలాగే రాజులకాలం నాటి చారిత్రక కట్టడమైన నాటి సిద్ధవటంకోటఎంతో ప్రాచీనం పొందింది అలాంటి కోట ఉన్న సిద్ధవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో కలిపితే కడప జిల్లాకు ఉన్న ప్రాముఖ్యత తగ్గిపోతుందన్నారు. కడపజిల్లా కేంద్రం ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రజలకు అత్యంత సమీపం. ఒంటిమిట్ట, సిద్ధవటం మండల ప్రజలకు కడప జిల్లా కేంద్రం భౌగోళికంగా అత్యంత సమీపంగా ఉంటుందని చింతరాజుపల్లిచింతరాజుపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు బొడ్డే వెంకటరమణ అన్నారు. అలాంటికడపజిల్లాను వదిలి వందల కి.మీ దూరం ఉన్న అన్నమయ్య జిల్లా కేంద్రానికి ఈ రెండు మండలాలనుబదిలీచేయడంప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ప్రజలు ప్రభుత్వ పనుల కోసం, వృద్ధులు, వికలాంగులు ఆరోగ్యసమస్యలపరిష్కారంకోసం తరచూ అత్యంత సమీపంలో ఉన్న కడప జిల్లా కేంద్రానికి వెళ్లి వస్తూ ఉంటారు. అలాంటి సౌకర్యవంతమైన సౌలభ్యాన్ని ఒంటిమిట్ట,సిద్ధవటంమండలప్రజలకు రాష్ట్ర ప్రభుత్వంనిర్ణయంతోదూరమవు తుందన్నారు. వీటన్నిటినీదృష్టిలోఉంచుకొనిప్రభుత్వంతననిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# కన్నానివారిపల్లి కార్యదర్శి ప్రజలపై కస్సుబుస్సు

- నిన్న అంగళ్ళు నేడు కన్నానివారిపల్లి.
- మండలంలోని అన్ని సచివాలయాలల్లో ఇంతేనా ?

**కురబలకోట మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలంలోని సచివాలయాలు ప్రజలకు కలిసిరావడం లేదేమో మూడు రోజులక్రితం అంగళ్ళు డిజిటల్ అసిస్టెంట్,సిబ్బంది ప్రజలపై కస్సుబుస్సులాడడం తెలిసిందే. నేడు కన్నానివారిపల్లి కార్యాదార్శి రకరకాల పనులపై వచ్చేవారిపై రుసరుసలాడడం విశేషంగా ఉంది. సిద్ధారెడ్డి గారిపల్లెకు చెందిన ఓ లబ్ధిదారుడు తనకు నూతనంగా ఇంటి పన్ను ఏర్పాటు చెయ్యాలని కోరాడు. అతనికి గృహనిర్మాణశాఖలో నూతనంగా ఇల్లునిర్మించుకున్నాడు. దానికి ఇంటిపన్ను కట్టించుకోవాలని కోరగా వాడు వీడు అంటూ అమర్యాదగా మాట్లాడడమే కాక ఇంతకట్టాలి, అంతకట్టాలి అంటూ బెదిరిస్తూ,అదే కొందరినైతే వారు చెప్పిందే చట్టంగా భావిస్తూ తలూపడం వెనుక అర్థం కాలేదు. గ్రామపరిధిలో జరిగే ఏ కార్యక్రమమైనా గానీ ప్రజలకు తెలుపకుండా వ్యవహరిస్తున్నాడని గ్రామ పరాజయాలు అంటున్నారు. అంతానాఇష్టంఅన్నట్లుగావ్యవహరిస్తున్నదనిప్రజలు చీదరించుకొంటున్నారు. ఏది ఏమన్నా ఈ కార్యదర్శి పనితీరుపై పలువురు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పై అధికారులకు పిర్యాదు చెయ్యాలని భావిస్తున్నారు.

## జిపి కాలనీ వాసులను పరామర్శించిన ప్రభుత్వ విప్ శ్రీధర్, సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు గడచిన కొన్ని రోజులుగా రైల్వే కోడూరు ప్రాంతంలో భారీ స్థాయిలో కురుస్తున్న వర్షాల వలన గురువారము పంచాయతీ వెనుక భాగంలో ఉన్న తోటి కార్మికుల ఇళ్లలోకి వర్షము నీరు అధికంగా ప్రవేశించడంతో ఈ విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి కోనేటి అమర్నాథ్ వెంటనే పిల్లలను, ముసలి వారిని తాత్కాలికముగా ప్రభుత్వ బాలికల హైస్కూల్లో పునరావాస కేంద్రానికి తరలించి వారికి భోజన వసతి సదుపాయం కల్పించారు. ప్రభుత్వ విప్ శాసన సభ్యులు అరవ శ్రీధర్, సబ్ కలెక్టర్ భావన,ప్రతి ఇంటిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ వీరికి ప్రభుత్వ పాఠశాల కాకుండా గవర్నమెంట్ ఆసుపత్రి పైభాగం ఫ్లోర్అంతా ఖాళీగా ఉన్నదని అక్కడికి కొంతమందిని తరలించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. మరలా రేపు ఉదయం వచ్చి అందరు సమస్యలు తీరుస్తానని తెలిపారు. అలాగే అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రేణిగుంట విమానాశ్రయంలో వినతి పత్రం ఇచ్చానని తెలిపారు. రాజంపేట భౌగోళికంగా బ్రిటిష్ కాలం నాటి భవనాలు, బస్సు సౌకర్యం, రైలు సౌకర్యం, దూరం తక్కువ రాజంపేట,రైల్వే కోడూరు ప్రజల రాజంపేట జిల్లా ఆకాంక్ష నెరవేర్చాలని ఉపముఖ్యమంత్రిని కోరానని ఆయన స్పందిం చారనితెలిపారు.సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గత వై 60 సంవత్సరాల నుండి పంచాయతీ కార్యాలయంలో స్వీపర్లుగా పనిచేస్తున్నామని ప్రభుత్వాలు మారిన, మా బతుకులు మారలేదని మాకు ఇక్కడే నివాసం ఉండేదానికి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసి పక్కా గృహాలు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని వారిదృష్టికి వారితీసుకెళ్లారు. మండల రెవెన్యూ అధికారి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ కాలనీ వారికందరికీ బయట ఇళ్ల స్థలం మంజూరు చేసి ఉన్నారని తెలిపారు.వీరుఅక్కడికివెళ్లే దానికి సుఖముఖముగా లేరని అన్ని వసతులు వసతులుకల్పిస్తామని తెలిపారు. నూతన పంచా యతీ కార్యాలయం నిర్మించుకునే దానికి కార్యాల యం నిర్మించుకునే ఈ స్థలమే అవసరమని అందువల్ల పట్టాల మంజూరు చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పి రామకృష్ణ హెగ్డే,తెలుగుదేశం ఏఎస్పినాయకులు బత్యాల యువసేన నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజు, మైనారిటీ నాయకులు పటాన్ మౌలా, జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, మాజీ జెడ్పిటిసి బండారు సుభద్రమ్మ,ఎన్డీఏ కోటమి నాయకులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి

### - ప్రధాన అర్చకులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు







**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** కర్నూలు జిల్లా,ఆలూరు మండలం, మొలగవెల్లి గ్రామంలో వెలసినటువంటి శ్రీమాణిక్య ప్రభు శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి మహోత్సవం గురువారంఅంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా దత్తాత్రేయ స్వామి, శ్రీ భోగేశ్వర స్వామికి అభిషేక కార్యక్రమాలు ప్రధాన అర్చకులు సునీల్ శర్మ,కిరణ్శర్మలుఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈసందర్భంగావారు మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి జయంతి ఎంతో పవిత్రమైందన్నారు.ఇటువంటి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటే ప్రజలు పునీతులవుతారన్నారు.అదేవిధంగా సుదర్శన హోమం, రుద్రహోమము, మహాపూర్ణాహుతికార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. మార్గశిరశుద్ధమహా పూర్ణాహుతిపౌర్ణమి పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామికి భోగేశ్వర స్వామికి నిర్వహించిన అభిషేక,హోమ కార్యక్రమాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వీకరించారన్నారు.శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ భోగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

## పుల్లంగేరు ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్ నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ సి హెచ్ భావన



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** పుల్లంగేరు నుండి పుల్లంపేట, మరియు పుత్తనవారిపల్లి చెరువులుకు ఎన్నో దశాబ్దాలుగా నీళ్లు రాని తరుణంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన కలెక్టర్ నిశాంత్ కుమార్ కి తెలియజేయడంతో వెంటనే స్పందించి ఈరోజు పుల్లంపేట రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న కాలువ పనులను పరిశీలించి,అనంతరం అప్పయ్య రాజుపేట పంచాయతీ పెరయవరంఅరుంధతి వాడ దగ్గర ఉన్న చెక్ డ్యామ్ ను, మరియు పుల్లంగేరు ప్రవాహాన్ని పరిశీలించారు. పుల్లంగేరు నుండి నుండి కాలువలు పూడిపోయి చెరువులకు నీళ్లు రాకుండా ఉంటే పరిశీలించి, తమదృష్టికి తీసుకురావాలని,కాలువలతో అన్ని చెరువులు నిండేటట్లు చూడాలని ఇరిగేషన్ ఏ.ఈ. ఈ నాగేంద్ర నాయక్ ను ఆదేశించారు. అలాగే పుల్లంపేట మండలంలో చెరువులకు ఎక్కడైనా గండ్లుపడి నీరు వృధా అయ్యే పరిస్థితి ఉంటే ప్రమాదాన్ని ముందే గమనించి తగు చర్యలు తీసుకోవాలని పుల్లంపేట మండల తహసిల్దార్ పుల్లారెడ్డిని ఆదేశించారు.కలెక్టర్ జోరువర్షాన్ని కూడా లెక్కచేయకుండా పుల్లంపేట మండలంలో పర్యటించినందుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ధన్యవాదములు తెలియజేశారు. రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి , పుల్లంపేట మండలం మీద ప్రత్యేక దృష్టి పెట్టారని,అందులకు కలెక్టర్ కూడా సహకరించి పుల్లంపేట మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరగా అందులకు కలెక్టర్ నిశాంత్ కుమార్,సబ్ కలెక్టర్ సి. హెచ్ భావన సానుకూలంగా స్పందించి సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కలెక్టరు పర్యటన లో ఏ.వో శ్రీధర్ రెడ్డి,ఆర్.ఐ రాజశేఖర్ మరియు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు,మాజీ మండలాధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు,పోలూరు కృష్ణమ నాయుడు,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ చుండు ఈశ్వర్ నాయుడు,యూనిట్ ఇన్చార్జి అణపాలచంద్ర, సెక్రటరీ జీ.కేసుబ్బారెడ్డి,ఆదినారాయణ రెడ్డి,శంకర్ రెడ్డి,రామచంద్రారెడ్డి, మాదినేనిబలరామయ్యానాయుడు,పోలు ప్రేమకుమార్,కుప్పాల రామకృష్ణయ్య,మల్లికార్జున,ఒలేటి వెంకట్,బాలకృష్ణ,రామయ్య, మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు యన్.డి.ఏకూటమి నాయకులు పాల్గొన్నారు.